# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 8 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5




కలెక్టరేట్‌లో ఉచిత అంబలి పంపిణీని ప్రారంభించిన కలెక్టర్

2



# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయం

## దళితులతో కలిసి వారి ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన షబ్బీర్ అలీ

**మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 7.** మాచారెడ్డి గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా పేదలకు అందించే ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరై, అధికారులు, ప్రజాప్రతినిధుల తో కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసి దళితులతో సహపంక్తి భోజనం చేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ. సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఈరోజు నేను పుట్టిన గ్రామంలో

..మిగతా 2లో



### ఆకట్టుకున్న ఆర్మీ

# పారా గ్లైడింగ్ విన్యాసాలు

## పారామోటర్ ఎక్స్‌పెడిషన్ యాత్రకు స్వాగతం పలికిన అదనపు కలెక్టర్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, ఏప్రిల్ 07 : జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం సాయంత్రం ఆర్మీ అధికారుల నేతృత్వంలో నిర్వహించిన పారా గ్లైడింగ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. 250వ ఏఓసీ కార్ప్స్ డే ను పురస్కరించుకుని సికింద్రాబాద్ ఆర్మీ కంటోన్మెంట్ ఆధ్వర్యంలో పారా మోటార్ ఎక్స్ పెడిషన్ -2025 పేరుతో యాత్రను చేపట్టారు. దేశ రాజధాని ఢిల్లీ నుండి ప్రారంభం అయిన ఈ యాత్ర ఆగ్రా, కాన్పూర్, ఝాన్సీ, సాగర్, జబల్పూర్, పుల్గాం ల మీదుగా సాగుతూ, సోమవారం సాయంత్రం నిజామాబాద్ నగరానికి చేరుకుంది. ఈ యాత్రకు జిల్లా యంత్రాంగం తరపున అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీ.జీ కళాశాల మైదానంలో

..మిగతా 2లో

# ధాన్యం కొనుగోలు కేంద్రాలపై సమీక్షా

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 7. కలెక్టరేట్ కార్యాలయం లో సోమవారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ రబీ సీజన్ లో ధాన్యం సేకరణకు 446 కేంద్రాలకు గాను ఐకేపి 15, పి.ఏ.సి.ఎస్ 153 కేంద్రాలను ఏర్పాటు చేశామని మిగిలిన 278 కేంద్రాలను వెంటనే ప్రారంబిచుటకు అధికారులు చర్యలు చేపట్టాలి అని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ అధికారులు పూర్తి సమన్వయంతో పని చేస్తూ కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలనీ అయన కోరారు. అదే విధంగా అకాల వర్షాలను దృష్టి లో ఉంచుకొని కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్ లను ఏర్పాటు చేయాలనీ మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. ఇప్పటి వరకు 271 రైతుల నుండి 2958 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని

..మిగతా 2లో



# రాజంపేటలో కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్ల కార్యాలయం ప్రారంభం



**రాజంపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో చిన్నచిన్న వివాదాలకు పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగాల్సిన అవసరం లేకుండా, సామరస్యపూరితంగా పరిష్కార మార్గాలు చూపేందుకు కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్ల కార్యాలయాలు ప్రారంభమవుతున్నాయి. సోమవారం నాడు కామారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ సహకారంతో రాజంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్ల కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయాన్ని ఎండీఓ రఘురామ్, రాజంపేట ఎస్ఐ పుష్పరాజ్ ,సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామస్థాయిలో చోటుచేసుకునే చిన్నచిన్న సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్, కోర్టు మెట్లు ఎక్కాల్సిన అవసరం లేకుండా ఇక్కడే పరిష్కారం పొందేలా ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రం రాజంపేటలో ప్రారంభం కావడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ఈ చర్యలకు సహకరించిన జిల్లా న్యాయసేవాధికార సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్, కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు వీ. సిద్ధిరాములు, ధరావత్ శంకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, జిల్లా న్యాయసేవా సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి...**

దళితుని ఇంట్లో అన్నం తింటుంటే నా సొంతింట్లో తిన్నట్టు అనిపిస్తుంది. సన్నబియ్యం పంపిణీతో పేదవాడి కుటుంబం ఆనందంతో పెద్దోలు తినే బియ్యం పేదోలు తింటున్నారు. రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ పథకం పేద ప్రజల కడుపు నింపడానికే 80 శాతానికి పైగా బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనారిటీ నిరుపేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని సూచించారు. సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలు జరగనివ్వొద్దు. గోదాముల నుంచి బియ్యం రవాణా, రేషన్ షాపుల నుంచి లబ్ధిదారులకు పంపిణీ చేయడంలో ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిచేయాలి అని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి ఏమైనా ఫిర్యాదులుంటే పరిష్కరించాలి. ప్రతి లబ్ధిదారుడికి సన్నబియ్యం చేరేలా చర్యలు తీసుకోవాలి. డీలర్లుగానీ, అధికారులు గానీ ఏమైనా అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. కోట్లు పెట్టి దొడ్డు బియ్యం పంపిణీ చేసిన అది పక్కదారీ పట్టింది. ఇప్పుడు రూ.13వేల కోట్లు వెచ్చించి 30 లక్షల టన్నుల సన్న బియ్యాన్ని పేదలకు అందిస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సభ్యుల నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, అర్హులైన పేదలందరినీ లబ్ధిదారులుగా నమోదు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ . ఆర్డీవో. ఎమ్మార్వో ఎంపీడీవో. అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఆకట్టుకున్న ఆర్మీ పారా గ్లైడింగ్ విన్యాసాలు

**మొదటి పేజీ తరువాయి...**

సికింద్రాబాద్ ఆర్మీ కంటోన్మెంట్ లెఫ్టినెంట్ కల్నల్ అమృత్ నేతృత్వంలో నిర్వహించిన పారా గ్లైడింగ్ విన్యాసాలు అలరింపజేశాయి. ఎన్.సీ.సీ క్యాడెట్లకు, యువతీ యువకులకు పారా గ్లైడింగ్ పట్ల ప్రయోగాత్మకంగా అవగాహన కల్పిస్తూ, ఆసక్తిని పెంపొందింపజేశారు. ఈ యాత్రకు స్వాగతం పలికిన వారిలో డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, పోలీసు అధికారులు, ఎన్.సీ.సీ అధికారులు ఉన్నారు.




## సేవా కార్యక్రమాలు అభినందనీయం

**ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం**

**కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనారాయణ**

**ఎల్లారెడ్డి ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం యూనిట్-1 మండలంలోని హాజీపూర్ తాండ గ్రామంలో ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో ప్రజలను వారి సమస్యలను అధ్యయనం చేయడంతో పాటుగా గ్రామీణ ప్రాంత ప్రజల విద్య ఆర్థిక ఆరోగ్య ఆహార అలవాట్లు సాంస్కృతి సాంప్రదాయాల విషయాలలో పాటుగా గ్రామీణ అభివృద్ధికి కావలసిన విషయాలలో వారిని చైతన్యపరచాలని తెలియజేశారు. జాతీయ సేవా పథక శిబిరం వారం రోజులపాటు ఉంటుందని పారిశుద్ధ్యం, పర్యావరణ, మొక్కల పరిరక్షణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇన్చార్జి చంద్రకాంత్, డాక్టర్ శంకరయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఉచిత అంబలి పంపిణీని ప్రారంభించిన కలెక్టర్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, ఏప్రిల్ 07: తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీఓ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో నెలకొల్పిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం లాంచనంగా ప్రారంభించారు. చల్లని తాగునీటితో పాటు ఉచితంగా అంబలి పంపిణీకి చొరవ చూపడం అభినందనీయమని టీఎన్జీఓ సంఘాన్ని అభినందించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని అన్నారు. కలెక్టరేట్ ఉద్యోగులతో పాటు వివిధ పనుల కోసం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయానికి వచ్చే వారికి ప్రస్తుత వేసవిలో అంబలి కేంద్రం ఎంతో ఉపశమనాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, కార్యదర్శి శేఖర్, రాష్ట్ర నాయకుడు గైని గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలపై సమీక్షా

**మొదటి పేజీ తరువాయి...**

అలాగే 45 లక్షల నగదును 31 రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేశామని అన్నారు. ప్రతి రైతుకు 24 గంటల్లో డబ్బులు తమ బ్యాంక్ ఖాతాలో పడేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను పరిష్కరించాడానికి జిల్లా కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 08468-220051 ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, డి సి ఎస్.ఓ మల్లిఖార్జున బాబు, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారిణి రమ్య, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శ్రీనివాస్ మరియు సంబందిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి 70 ఫిర్యాదులు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, ఏప్రిల్ 07 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 70 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో పాదయాత్ర

**రెంజల్, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):** రెంజల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం నీలా, పేపర్ మిల్, కందకుర్తి గ్రామాలలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో జై బాపూ,జై భీమ్ జై సంవిధన్ అనే నిదానంతో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ప్రజలను చైతన్యపరిచడమే ఈ పాదయాత్ర యొక్క ఉద్దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జావిదోద్దిన్, రాజు, కార్తీక్ యాదవ్, కిరణ్,ఉబెద్, ఆఫజల్,శ్రీకాంత్, ఇందిరా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

## ఎన్నికల హామీల అమలుకు డిమాండ్

**రాజంపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మార్వో సతీష్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చాలని కోరారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు, స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రుణాలు షరతులు లేకుండా ఇవ్వాలని, కొత్త పెన్షన్లు అమలు చేయాలని, భూమి సాగుచేసే వారికి పట్టా పాస్ పుస్తకాలు, భూమి లేని నిరుపేదలకు భూమి, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే, గృహలక్ష్మి, బీడీ కార్మిక మహిళలకు పెన్షన్లు అందించాలని, మండలంలో అన్యాక్రాంతమవుతున్న భూములను నిరుపేదలకు పంచాలని పేర్కొన్నారు. రాజంపేట మండలంలోని సర్వే నెంబర్లు 575, 576, 577లోని భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని, వీటిని నిరుపేదలకు పంపిణీ చేయాలని, దురాక్రమణకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్లు స్పందించాలని ఆయన కోరారు. ఈ ధర్నాలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. బాలరాజ్, మండల




కార్యదర్శి బత్తుల ఈశ్వర్, గ్రామ కార్యదర్శి జి. హనుమంతు, బాలయ్య, సాయిలు, శ్యామల, రాజేశ్వరి, భారతి, విజయ, అంజమ్మ, ఎర్రం రాజవ్వ, మంజుల, సరిత, రేణుక, గోదావరి, సత్తవ్వ, లక్ష్మి, రాధా, షబానా బేగం, పర్జనా బేగం, రేష్మా బేగం తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో వ్యర్థాలు కలవకుండా చర్యలు తీసుకోవాలి

## అధికారులకు వినతిపత్రం అందజేసిన గ్రామస్థులు

**నాగిరెడ్డిపేట్ ఏప్రిల్7(ప్రజాజ్యోతి):** జాతీయ రహదారి 765–డి విస్తరణ పనులలో భాగంగా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో నిర్మించిన డ్రైనేజి నుండి డ్రైనేజి వాటర్,వ్యర్థాలు పోచారం ప్రధాన కాలువ ద్వారా జగ్గీ చెరువులో కలిపారని ఈ వ్యర్థాలు చెరువులో కలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని సోమవారం తహశీల్దార్ శ్రీనివాస్,ఇరిగేషన్ ఏఈ అక్షయ్ కు నాగిరెడ్డిపేట్ గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గతంలో కేవలం వర్షం పడితేనే వర్షం నీరు కాలువ ద్వారా చెరువులోకి కలిసేదని.కానీ ప్రస్తుతం జాతీయ రహదారిలో డ్రైనేజి నిర్మాణం వల్ల అట్టి డ్రైనేజి లోనే ఇంటి నుండి వచ్చే మురికి నీరు,మలవిసర్జన కూడా డ్రైనేజీ లో కలపడం వల్ల అట్టి నీరు వ్యర్థమై జగ్గీ చెరువులో కలుస్తుందని తద్వారా నీరంతా కలుషితమవుతోందని అన్నారు. జగ్గీ చెరువు చుట్టూ కాలువ ఒడ్డున నివాస గృహాలు ఉన్నాయని తద్వారా నీరు కలిసితమై కాలువలో బట్టలు ఉతకడానికి వెళ్లే మహిళలు,గ్రామస్థులకు,చేపలు పట్టేవారికి, పశువులకు,వ్యాధులు సంభవిస్తాయని



ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యర్థాలు,చెరువులో కలవడం వల్ల సాగునీరు, తాగునీరు కలుషితమై పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. వ్యర్థాలు కలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ డ్రైనేజిని ,వ్యర్థాలను ప్రధాన కాలువ అవతలివైపు కు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ అక్షయ్ స్పందించి డ్రైనేజి వాటర్ వ్యర్థాలు ప్రధాన కాలువలోకి కలపకూడదని ఇప్పటికే జాతీయ రహదారి అధికారులకు లేఖ రాశామని సమస్య పరిస్కారం అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు.

## 33 లక్షలతో గోపాల్ పెట్ బస్టాండ్ పునర్నిర్మాణ పనులు



**నాగిరెడ్డిపేట్ ఏప్రిల్7(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని గోపాల్ పెట్ బస్టాండ్ కు 33 లక్షలతో పునర్నిర్మాణ పనులు చేపడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఈ పునర్నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని,ఈ బస్టాండ్ నిర్మించి దాదాపు 30 సంవత్సరాలు కావస్తుండడంతో సరిగ్గా నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకోవడంతో, ప్రయాణికులు కూర్చొనేందుకు సౌకర్యం లేక ప్రయాణికులు రోడ్లపై దుకాణ సముదాయాల వద్ద బస్సుల కోసం వేచి ఉంటున్నారని ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు దృష్టికి తీసుకెళ్లగా ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్టీసీ నిధుల నుంచి 33 లక్షల రూపాయల నిధులను మరమ్మతులు కేటాయించి నూతనంగా అన్ని హంగులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు ఆయన తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకున్నారని అని అన్నారు. గోపాల్ పెట్ బస్టాండ్ కు అతి త్వరలోనే ప్రజలకు మెరుగైన సౌకర్యాలతో పూర్వ వైభవం తెస్తామన్నారు .దీంతో మండల వాసులు హర్షం వాసులు హర్షం వ్యక్తం చేశారు.



## సమస్యలను పరిష్కరించుకుందాం

**నిజాంసాగర్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కమ్యూనిటీ మోటివేషన్ సెంటర్ ను మండల కమ్యూనిటీ మోటివేషన్ వాలంటీర్ శ్రీనివాస్ రెడ్డి, పిట్లం మార్కెట్ చైర్మన్ జి కోటి మనోజ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. సమస్యల పరిష్కారంలో సహాయం అందించేందుకు కమ్యూనిటీ మోటివేషన్ సెంటర్ ఉపయోగపడు తుందని ఆయన అన్నారు. ప్రజలు సమస్యల పరిష్కారం కోసం కేంద్రాన్ని వచ్చే సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై శివ కుమార్, ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలే మల్లికార్జున్, రవీందర్ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలో సత్తా చాటిన విద్యార్థుల సన్మానం

**రాజంపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** అర్హతను ఆధారంగా గురుకుల విద్యా అవకాశాలను అందుకోవడంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకుంటూ ముందుకు వెళుతున్నారు. తాజాగా ఆరేపల్లి పాఠశాల విద్యార్థుల విజయం గ్రామస్తులను గర్వపడేలా చేసింది. టీజీసీఈటీ 2025 (గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్ష) ఫలితాల్లో రాజంపేట మండల పరిధిలోని ఆరేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవగా, వారిలో మాసుల వర్షిత్, బీర్కూరు రూపేష్, దివన్‌లు గురుకులాల్లో సీట్లు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయం సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించింది. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు కూడా ఈ గౌరవ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులను అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. నగేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా అనేక అవకాశాలు ఉన్నాయని, మంచి మార్గదర్శకత్వం, ప్రోత్సాహం ద్వారా వారు అద్భుత విజయాలు సాధించగలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎమ్. ఎస్. అనురాధ, తిరుపతి, శ్రీకాంత్, హాజీ, వీవీలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జంగంపల్లి బాలికల వసతిగృహం ఆరోగ్య శిబిరం



**రాజంపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** బిక్కనూర్ మండల్ లో కేజీబీవి బాలికల వసతి గృహంలో ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు రాజంపేట వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు ఈమె మాట్లాడుతూ 48 మంది బాలికల వైద్య పరీక్షలు నిర్వహించి 42 మంది విద్యార్థులకు మందులు అందజేశారు అనంతరం ఆరోగ్యం పై అవగాహన కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మంజూర్, శ్రీలత ఏఎన్ఎం, హాస్టల్ స్టాఫ్ నర్స్ పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీలో చలివేంద్రం ఏర్పాటు

**రాజంపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** రాజంపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, గ్రామ పోలీసు అధికారి, గ్రామ లీగల్ సెల్ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదలకు సన్నబియ్యం అందించడం దేశానికి ఆదర్శం

## మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి



**రామారెడ్డి ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)** పేదలకు సన్న బియ్యం అందించడం దేశానికే ఆదర్శం అని సోమవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని అన్నారంలో సన్నబియ్యం పంపిణీ పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు.సన్న బియ్యం అందించడం పై ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సన్నబియ్యం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా అన్నారం నుండి మాచారెడ్డి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సల్మాన్, రగోతం రెడ్డి, సలావత్ రవి నాయక్, బట్టు బాబురావు, దయానంద్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు



## ట్వినింగ్ ఆఫ్ స్కూల్ ప్రోగ్రాంపై అవగాహన

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఏప్రిల్ 07** పెద్ద కొడప్గల్ మండలంలోని యుపిఎస్ చావని తండా, యుపిఎస్ అంజనీ తండా, లింగంపల్లి యుపిఎస్ పెద్ద కొడపగల్ విద్యార్థినీ విద్యార్థులకు ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్ ప్రోగ్రాంలో భాగంగా పీఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ పెద్ద కొడపగల్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు ఐ ఫ్ పి ప్యానెల్ ద్వారా విద్యా బోధన, గ్రంథాలయము, తరగతి గదులకు సంబంధించిన విషయాలు, ల్యాబ్ యాక్టివిటీస్ వాటి గురించి హావగాహన కల్పించారు. మండల విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు కమల వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, పండరి, కళ్యాణ్, రుక్సానా, ఉపాధ్యాయులు,సిఆర్పిలు గోపాల్, రాములు పాల్గొనడం జరిగింది.



## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే

**నిజాంసాగర్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా నిజాం సాగర్ మండలంలోని అచ్చంపేట సొసైటీ పరిధిలోని మాగి గ్రామం లో సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడా రు.. కొనుగోలు కేంద్రాలలో విక్రయించి రైతులు మద్దతు ధర పొందా లని రైతులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, మండల వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్, గ్రామ సంఘం ప్రతినిధులు, మండల ఏ.పి యంయం రాం నారాయణ గౌడ్, గ్రామ రైతులు ఉన్నారు.



## నేడు వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రామారెడ్డి ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలో మంగళవారం ఉదయము 9-00 గంటలకు రామారెడ్డి వరి కొనుగోలు సెంటర్ ను ప్రారంభోచ్చవము కలదు ఈ కార్యక్రమానికి రైతులందరూ సకాలంలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోడం జరిగింది.



## గ్రామల అభివృదే ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఏప్రిల్ 07** గ్రామల అభివృదే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు. పెద్ద కొడపగల్ మండలంలోని అంజని, లచ్చిరాం తండాలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 15 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మోహన్, డాక్టర్ సంజీవ్, నాందేవ్ పటేల్, సాయ గౌడ్, పండరి తదితరులు పాల్గొన్నారు.

## స్నానానికి వెళ్లి నీట మునిగి వ్యక్తి మృతి



నిజాంసాగర్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి మంజీరా నదిలో స్నానానికి వెళ్లి నీట మునిగి మృతిచెందిన ఘటన నిజాంసాగర్ మండలం కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని బంజేపల్లికి చెందిన గడ్డం భాగయ్య (48) సమీపంలోని చిన్న పూల వద్ద స్థానానికి వెళ్ళాడు. ప్రమాదవశత్తు నీట మునిగి మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**నిజాంసాగర్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండలంలోని బూర్గుల్ గ్రామంలో తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దొంగలు ఆదివారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో తన ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలో గల 40 తులాల వెండి పట్టగొలుసులు, 1 గ్రాము చెవి పోగులను దుండగులు ఎత్తుకెళ్లారని బాధితురాలు తస్లీమ్ బేగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివ కుమార్ తెలిపారు.



## ఈనెల 24వ తేదీన SRNK డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి07.** బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని %ూ=చీఖ% డిగ్రీ కళాశాలను సందర్శించి %ూ=చీఖ% డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల గురించి సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్న కళాశాల కమిటీ సభ్యులు ,అధ్యాపక బృందం,నాయకులు,విద్యార్థిని, విద్యార్థులు %ూ=చీఖ% డిగ్రీ కళాశాలలో %ూ=చీఖ% డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణపై కమిటీ సభ్యులు,అధ్యాపకులు,విద్యార్థిని,విద్యార్థులతో చర్చించి ఈనెల 24వ తేదీన కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించాలని నిశ్చయించారు ఈ సిల్వర్ జూబ్లీ వేడుకకు కళాశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు,కళాశాలలో విద్యను అభ్యసించి వివిధ హెూదాల్లో ప్రభుత్వ,ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్న అందరూ తప్పకుండా హాజరై సిల్వర్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు.



## కల్తీ కల్లు తాగి మూడు గ్రామాల బాధితులు అస్వస్థత

**బాన్సువాడ ప్రజా జ్యోతి 07.** బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కల్తీ కల్లు తాగి అస్వస్థకు గురై చికిత్స పొందుతున్న దామరంచ, అంకోల్, దుర్కి గ్రామాలకు చెందిన బాధితులను పరామర్శించి ఆర్థిక సహాయం చేసి మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్ తరలింపు కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఏప్రిల్ 07** రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు అన్నారు.బిచ్కుంద మండల కేంద్రంలో సోమవారం రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వార ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యాన్ని విక్రయించాలని రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఆయన కోరారు."%ూ%"గ్రేడ్ ధాన్యానికి 2320రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి 2300 రూపాయల మద్దతు ధరను ప్రకటించడం జరిగిందని రైతులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో రైతు సేవ సహకార సంఘం చైర్మన్ నల్చూర్ బాలాజీ,వైస్ చైర్మన్ యాదవ్ రావు, మార్కెట్ కమిటి చైర్మన్ దొడ్ల కవిత ప్రభాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ కె.శంకర్, పి సి సి డెలిగేట్ ఎవరు విట్టల్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగ్ నాథ్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దర్పల్ గంగాధర్, మాజీ జెడ్పీ టీ సీ నాగ్ నాథ్, సిద్దప్ప



పాటిల్, మార్కెట్ కమిటి సాయిని అశోక్, ఖలీల్, తుకారాం, నౌషానాయక్, మల్లు, అనిల్ పాటిల్, పాషా సెట్, సాహిల్ సెట్కర్, జలీల్, నయీం, మునిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి



**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఏప్రిల్ 07** పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. వడ్లు గ్రేట్ ఏ క్వింటాలుకు 2320, సాధారణ రకం 2300 రూపాయలని తెలిపారు. రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నాగిరెడ్డి, సొసైటీ సీఈఓ సందీప్, ఎఈఓ,సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు

# అవుట్ సోర్సింగ్ నోటిఫికేషన్ రద్దు చేయాలి

## బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సభావత్ వినోద్ నాయక్

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీకి వినతి పత్రం అందజేత



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 7.** ఔట్సోర్సింగ్ నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సభావతి వినోద్ కుమార్లు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెడికల్ కళాశాల అవుట్ సోర్సింగ్ బాగోతం బయటపడ్డా కూడా ఇంకా విచారణ జరగడం లేదన్నారు.అర్హతలు లేకున్నా, డబ్బులు ఇచ్చి ఉద్యోగం సంపాదించిన వాళ్ళు దర్జాగా జాబ్ చేసుకుంటున్నారని, అర్హతలు ఉండి జాబ్ రాని వాళ్ళు ఇంకా పోరాడుతూనే ఉన్నారన్నారు. నోటిఫికేషన్ వెంటనే రద్దు చేసి నూతన నోటిఫికేషన్ వేసి అర్హతలు కలిగిన అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. కొంతమంది మ్యాన్ పవర ఏజెన్సీ మెరిట్ లిస్ట్ లో మొదటి స్థానం లో ఉండి కూడా జాబ్ రాని బాధితులు ఏజెన్సీ వాళ్ళని వివరణ అడిగితే వారు పొంతన లేని సమాధానాలు చెప్తున్నారని, బోనాఫైడ్ సర్టిఫికెట్ లేదని, ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ లో డేట్ లేదని చెప్పడం శోచనీయమన్నారు. ఇలాంటి సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బాధిత అభ్యర్థులు రవి, సురేష్, విజయ్,అరవింద్,రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నాగిరెడ్డిపేట్ ఏప్రిల్7(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్,మాల్తుమ్మెద ప్రాథమిక సహకార సంఘం పరిధిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘ అధ్యక్షులు ఆకిడి గంగారెడ్డి,దుంది గల్ల నర్సింలు వరి ధాన్యంను తూకం వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రైతుల సౌకర్యార్థం మేరకు ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుంది అన్నారు.వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ.2320,బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి నర్సింహం సివిల్ సప్లై,నాయబ్ తహశీల్దార్,సురేష్ మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి,సంఘ కార్యదర్శులు మురళి,సందీప్ డైరెక్టర్లు గుర్రాల సిద్దయ్య,సంగయ్య తదితరులు పాల్గొన్నారు.





# కల్తీ సరుకులు విక్రయిస్తే కఠిన చర్యలు

## జిల్లా ఫుడ్ సెక్యూరిటీ అధికారి సునీత

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్07(ప్రజాజ్యోతి):** కిరాణా దుకాణాల్లో నాసిరకం సరకులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఫుడ్ సెక్యూరిటీ అధికారి సునీత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పలు కిరాణా దుకాణాలను సందర్శించి తనిఖీ చేసారు. ఈ సందర్బంగా పలు వస్తవులను ఆమె పరిశీలించారు .మండలంలో పలు కిరాణా దుకాణాలను తనిఖీ చేశామని,మండల కేంద్రంలోని రాజారాజేశ్వర కిరాణా దుకాణం లో కాలం చెల్లిన సాంబార్ పౌడర్,పల్లిపలుకులు గుర్తించామని వాటి శాంపిల్స్ లను సేకరించినట్టు ల్యాబ్ కు పంపించామని ఆమె తెలిపారు. ఆమె మాట్లాడుతూ దుకాణదారులు, వినియోగ దారులకు నాణ్యమైన వస్తువులను అందజేయాలని నాణ్యత నిబంధనలు పాటించకుండ వినియోగదారులకు మోసం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గత సంవత్సరంలో జిల్లాలో 6 కేసులు నమోదు అయ్యాయని .ఈ సంవత్సరంలో మొదటి కేసు నమోదు అయిందని కొనుగోలుదారులు ప్రతి వస్తువును పరిశీలించి తీసుకోవాలి సూచించారు.



# మానవత్వాన్ని చాటిన పోలీసులు

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 07** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇద్దరు పోలీసులు మానవత్వాన్ని ప్రదర్శించారు. వివరాల్లోకి వెళితే, ఎన్జీఓ కాలనీ వద్ద ఉన్న సెల్ టవర్ సమీపంలో సోమవారం ఎండ సమయంలో మానసిక స్థితి సరిగా లేక, ఎండలో పడి ఉన్న వ్యక్తిని కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న కానిస్టేబుల్ అరుణ్, రాజిరెడ్డి గుర్తించారు. అతను బతికే వున్నట్లు తెలుసుకొని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు.

# లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఏప్రిల్ 07** జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సోమవారం జుక్కల్ నియోజకవర్గంలోని డోంగ్లీ మండలం సిర్పూర్ గ్రామంలో సన్న బియ్యం లబ్ది దారుడి ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు..సన్న బియ్యంతో వండిన భోజనం ఎలా ఉందని లబ్ది దారులను అడిగి తెలుసుకున్నారు.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాలు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ప్రజా ప్రభుత్వం పేదలందరికీ నాణ్యమైన సన్నబియ్యం ఇచ్చి వారి కడుపు నింపుతుందని ఎమ్మెల్యే అన్నారు.. సంపన్నులు తినే సన్న బియ్యాన్ని సామాన్యులకు ఉచితంగా పంపిణీ చేయడంతో ఊరూరా సంబురాలు చేసుకుంటున్నారని అన్నారు.గతంలో దొడ్డు బియ్యం ఇస్తే వాటిని తినడానికి ఎవరూ ఆసక్తి చూపేవారు కాదని తెలిపారు..పథకం పక్క దారి పట్టి దళారులు, మిల్లర్లు లబ్ది పొందేవారని వివరించారు..కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసమే పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.